టిటిడి ఆధ్వర్యంలో ఘనంగా రథోత్సవం

నారాయణవనం, జూలై 1 ప్రభాతవార్త :

నారాయణవనంలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయం చంపకవల్లీ సమేత పరాశరేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి రథంపై స్వామి, అమ్మవార్లు ఊరేగారు. రాత్రి 7గంటలకు స్వామి, అమ్మవార్లను రథంలో అధిరోహించి ఊరేగించారు. అంతకుముందు ఉదయం ఆలయంలో శుద్ధి, నిత్య కైంకర్యపూజా కార్యక్రమాలను నిర్వహించిన తర్వాత అభిషేకం, స్వామి, అమ్మవారిని పుష్పాలతో సుమనోహరంగా అలంకరించారు. ఊరేగింపులో భక్తులు అడుగడుగునా టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ నాగరత్న, ఎఇఓ రవి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గోవిందరాజుని పుష్పయాగానికి అంకురార్పణ

తిరుపతి,జూలై 1ప్రభాతవార్త:

తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో నేడు బుధ వారం సాయంత్రం జరిగే పుష్ప యాగంకు మంగళవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం గోవిందరాజ స్వామి సేనాధిపతి విశ్వక్సేనులు ఊరేగింపుగా ఆలయంలోనినైరుతిమూలకు చేరుకున్నారు. అక్కడ ఆలయ అర్చకులు వేదోక్తంగా అంకురార్పణ చేపట్టారు. అనంతరం సేనాధిపతి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

జనంలోకి 'జన నాయకుడు'

- సుపరిపాలనలో 'తొలిఅడుగు'కు కుప్పం నుంచే సిఎం చంద్రబాబు శ్రీకారం !!

- తులసినాయనపల్లిలో బహిరంగసభ.. తిమ్మరాజుపల్లిలో గ్రామస్తులతో ముఖాముఖి!!



కుప్పం, జూలై 1 ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో అఖండ విజయం తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా జనంలోకి వెళ్లాలని సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. నెల రోజుల పాటు రాష్ట్రంలో చేపట్టే కార్యక్రమానికి ఆయన కుప్పంనుంచే శ్రీకారం చుడుతున్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు పేరిట ఈ కార్యక్రమంను అధికార పార్టీ తరపున నిర్వహించనున్నారు. ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించి ప్రజల సాధక బాధలు తెలుసుకునేందుకు సిఎం చంద్రబాబు ఈ కార్యక్రమంకు పిలుపునిచ్చారు. బుధవారం సిఎం చంద్రబాబునాయుడు శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ తిమ్మరాజుపల్లి గ్రామంలో తొలిఅడుగు కార్యక్రమం చేపడ్తారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత పరంగా ఏర్పాటుచేసిన కుటుంబ సాధికార సమితి సభ్యులుగా సిఎం చంద్రబాబు గ్రామంలో నివాసం ఉన్న 28 కుటుంబాల వారి ఇళ్లకు వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి అందిన సాయం, పథకాల్లో లబ్ది వివరాలు అడిగి తెలుసుకుంటారు. కుప్పం ప్రాంతంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధిని సైతం సిఎం చంద్రబాబు వివరించనున్నారు. సిఎ ం పర్యటన నేపథ్యంలో తిమ్మరాజుపల్లి గ్రామంలో అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశారు. గ్రామానికి కొత్తగా 33లక్షలతో బిటి రోడ్డును వేయించారు.

పరిశ్రమలకు శంకుస్థాపన .. ఒప్పందాలు :

సిఎం చంద్రబాబునాయుడు తులసినాయనపల్లి మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభ కార్యక్రమంలో బుధవారం మధ్యాహ్నం పాల్గొంటారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు ఇ- సైకిళ్లు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వివిధ పథకాల్లో లబ్ది పొందిన వారిని చెక్కులను సిఎం పంపిణీ చేయనున్నారు.నియోజకవర్గానికి కొత్తగా మంజూరైన దాదాపు 3వేల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సిఎం ప్రారంభిస్తారని సమాచారం. అనంతరం కుప్పం ప్రాంతంలో ఏర్పాటుకానున్న వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన, సంస్థలతో మౌఖిక ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. కాగా కుప్పం పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు కుప్పానికి మరిన్ని వరాల జల్లులు కురిపించే అవకాశాలు ఉన్నాయి.

సిఎం చంద్రబాబు నేడు కుప్పం రాక

- రెండు రోజుల పర్యటన ఖరారు.. పర్యటనలో స్వల్ప మార్పులు !!

కుప్పం, జూలై 1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో బుధ, గురువారాల్లో పర్యటించనున్నారు. ముందుగా ప్రకటించిన ముఖ్యమంత్రి పర్యటనలో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయి. ఈనెల 2వతేది బుధవారం ఉదయం 10.30గంటలకు ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరుతారు. 11.గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టులో విమానంలో బయలుదేరి 11.50గంటలకు బెంగళూరు హెచ్ఎఎల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడనుంచి హెలికాప్టర్‌లో 12.30గంటలకు శాంతిపురం మండలం తుమ్మిశి వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.40గంటలకు ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 1.30-3.00గంటల వరకు తులసినాయనపల్లి వద్ద బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడే పలు పరిశ్రమలకు శంకుస్థాపలు, వివిధ పథకాల్లో ప్రజలకు లబ్ది కలిగించేందుకు చెక్కులు, ఇ - సైకిళ్లు తదితరాలు పంపిణీ చేస్తారు. 3గంటలనుంచి 4గంటల దాకా వివిధ పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకుని స్టాల్స్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 4.35గంటలకు తిమ్మరాజుపల్లి గ్రామం చేరుకుని అక్కడ రాత్రి ఏడుగంటల వరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 7గంటలకు శివపురం వద్ద స్వగృహం చేరుకుంటారు. 3వతేది ఉదయం 10.30గంటలకు స్వగృహం నుంచి బయలుదేరి కుప్పం ఏరియా ఆస్పత్రికి చేరుకుంటారు. అక్కడ 12.05గంటల దాకా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను సిఎం ప్రారంభిస్తారు. అనంతరం నివాస గృహం చేరుకుంటారు. 12.15-1.30గంటల దాకా అధికారులతో సమీక్షా సమావేశం జరుపుతారు. మధ్యాహ్నం 2.30-4.00గంటల దాకా పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. సాయంత్రం 4.10గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుని హెలికాప్టర్ ద్వారా బెంగళూరు చేరుకుని అక్కడ నుంచి విజయవాడకు వెళ్తారు.

ప్రజల్లోకి వెళదాం... సంక్షేమపథకాల్ని చెబుదాం

కష్టపడే వారికే పార్టీ సంస్థాగత పదవులు
పరిశీలకుడు ఆలపాటి రాజా

తిరుపతి,జూలై 1ప్రభాతవార్త:

ఏడాది కూటమి పాలనపై ఇదీ మంచి ప్రభుత్వమనే నినాదంతో ప్రజల్లోకి వెళదామని...ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలుచేస్తున్న సంక్షేమపథకాలు గురించి ప్రజలకు చెబుదామని ఎంఎల్‌సి,తిరుపతి నియోజకవర్గ పరిశీలకుడు ఆలపాటి రాజా తెలిపారు. ఎన్నికల హామీలన్నిటినీ ఈ ప్రభుత్వం అమలుచేసిందని, ఇంకా అమలుచేస్తుందని అన్నారు .పార్టీకోసం కష్టపడి పనిచేసేవారికే పార్టీ సంస్థాగత పదవులు కట్టబెడతామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ సర్వసభ్యసమావేశం మంగళవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి ఆలపాటి రాజా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రప్రగతికి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి, శ్రమను ప్రజలకు తెలియజేయాలన్నారు. అప్పుడే మనం చేస్తున్న మంచి పనులు గురించి చర్చజరుగుతుందన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి, పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ నియోజకవర్గంలో ప్రలజకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు.కార్యకర్తలకు కష్టమొస్తే నాయకులు ముందుండి వారిని అన్ని విధాలా సహాయసహకారాలందించాలని ఆమె తెలిపారు. అనంతరం పలువురు పార్టీ నేతలు,కార్యకర్తలు తమతమ సూచనలు చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్రనాయకులు నరసింహయాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, జెబి శ్రీనివాస్, బి.శ్రీదర్‌వర్మ, ఊట్ల సురేంద్రనాయుడు, ఉపమేయర్ ఆర్‌సి మునికృష్ణ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, కంకణాల రజినీకాంత్‌నాయుడు, మధు, సింగంశెట్టి సుబ్బరామయ్య, వెంకీ, జయప్రకాశ్, గోపీనాథరెడ్డి, రాజాయాదవ్, విజయకుమార్, గాలిపవన్, రాజుయాదవ్, రమేశ్, విజయలక్ష్మి,ఆర్‌పి శ్రీనివాసులు, మౌలా, హేమంత్‌రాయల్, ఆనంద్‌గౌడ్, ఇనుకొండ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ద్రౌపదీదేవి కళ్యాణం

శ్రీకాళహస్తి, జూలై 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ద్రౌపదమ్మ కళ్యాణం నిర్వహించారు. ఆలయ ఆవరణను ఓ కళ్యాణ వేదికగా ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు, అరటి చెట్లుతో చక్కగా తీర్చి దిద్దారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా మన సంప్రదాయాన్ని అద్దం పట్టే విధంగా ముస్తాబు చేశారు. వేదపండితులు వేద మంత్రాల్ని ఘోషిస్తుండగా సంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతుమ ప్రారంభించారు. ఆలయ పూజారి దయానందం సూచనలతో జూనియర్ పూజారులు పురుషోత్తం,తులసి కార్యక్రమాల్ని నిర్వహించారు. ద్రౌపదీ దేవిని వధువుగా ముస్తాబు చేశారు. అర్జునుని వరుడుగా ముస్తాబు చేసి కళ్యాణ మండపం వద్దకు వేదమంత్రాలతో మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో చేర్చారు. ఇక్కడ హోమాలు, కళ్యాణ మంత్రాలు, సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ హేమామాలిని ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహించారు. కళ్యణోత్సం కమనీయంగా నిర్వహిం చారు. వేదపండితుడు అర్థగిరి వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఉభయదారులు హాజరు కాగా కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. తరువాత గ్రామోత్సవం జరిపారు.

ఉత్సవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న దేవాలయాల్లో నిర్వహిస్తున్న ఉత్సవాల పట్ల ప్రస్తుతం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఆలయ అధికారులు, ప్రత్యేక శ్రద్ధ వహించారు.పట్టణంలో నిర్వహించే ఉత్సవాల్లో ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు, ఆడికృత్తిక ఉత్సవాలు, దుర్గమ్మ ఆలయంలో ఉత్సవాలు, ముత్యాలమ్మగుడిలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బయటి నుంచి వచ్చే జనాలతోముడిపడి ఉన్న ఉత్సవాలు కాబట్టి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్ళకు ఇక నాలుగు రోజులు బారీ ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే జనంతో కిట కిట లాడుతుంది. కాబట్టి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.ముఖ్యంగా శుక్రవారం అర్జున్ తపస్సు, ఆదివారం అగ్ని గుండ ప్రవేశం ఎంతో ప్రాశస్త్యం కల్గి ఉంది.వేలాది మంది హాజరయ్యే ఉత్సవాలకు పక్కాగా ప్రణాళికలు రూపొందించారు.

తిరుమల అన్నమయ్యభవనం వద్ద చిరుతసంచారం

తిరుమల,జూలై 1 ప్రభాతవార్తప్రతినిధి:

చిరుతపులి సంచారం ఏకంగా తిరుమలలో భక్తుల రద్దీగా ఉంటే అన్నమయ్యభవనం వద్ద ఇనుపకంచే దాటుకుని గోడపై రావడంతో భక్తులు భయంతో పరుగులుతీశారు. మంగళవారం రాత్రి అన్నమయ్యభవనం సమీపంలోనే అటీవప్రాంతం ఉంది. అక్కడ నుండి చిరుతపులి ఏకంగా రక్షణగా వేసిన ఇనుపకంచెను దాటుకుని భవనం వద్దకు వచ్చేసింది. సిసిటివి పుటేజీల్లో గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అక్కడకు అటవీశాఖ సిబ్బందిని పంపారు. భారీ శబ్దాలతో,హైమాస్‌లైట్ల వెలుగుతో చిరుతను అడవిలోకి తరిమేశారు. జనసంచారం ఉన్న చోటుకే చిరుతపులి రాత్రివేళ రావడంతో భక్తులు భయంతో వణికిపోత్తూన్నారు. ఇప్పటికే చిరుతపులి నగకరమార్గాల్లో, ఘాట్‌రోడ్లో సంచారంతో భక్తులు భయపడుతున్నారు .తిరుమలలోనే రావడంతో ఏం జరగుతుందనేది భక్తుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

తిరుమలలో ఇక లడ్డూ కొనుగోళ్ళు, స్వామివారి విరాళాల సేకరణ సులభతరం

- సెల్ఫ్ కియోస్క యంత్రం ప్రారంభం

- సద్వినియోగం చేసుకోవాలని దినేష్ గులాటి పిలుపు

తిరుపతి కలెక్టరేట్, జూలై 1 ప్రభాతవార్త ః



ప్రపంచ వ్యాప్తంగా రోజువారి లక్షలాది మంది శ్రీవారి భక్తులకు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. అయితే స్వామివారి దర్శన అనంతరం భక్తులు లడ్డూ కొనుగోళ్ళు, అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామికి విరాళాల సేకరణ ప్రక్రియలో శ్రీవారి భక్తులు అనేక కష్టాలను ఎదుర్కోవడంతో పాటు కాలాన్ని వృథా చేయాల్సిన దయనీయ పరిస్థితి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తిరుమల లో మంగళవారం బీఓ డెప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాబీ సెల్ కియోస్క్ (క్యూ ఆర్ కోడ్ యూపీఐ చెల్లింపు) యంత్రాన్ని ప్రారంభించారు. దేశంలోని అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటైన తిరుమల పుణ్యక్షేత్రంలో కస్టమర్ అనుభ వాన్ని మెరుగుపరుస్తూ భక్తులకు డిజిటల్ సౌలభ్యం, పారదర్శకతను ఈ చొరవ ప్రోత్సహిస్తోంది. ఇది ఆ బ్యాంకు ఆధారిత డిజిటల్ ఇండి యాలో ఒక ముందు అడుగు అని తిరుపతి టీమ్ బీఆర్ఓ తెలియ జేశారు. శ్రీవారి భక్తులు ఈ యంత్రాన్ని సద్వినియోగం చేసుకుని లడ్డూ కొనుగోళ్ళను సులభంగా తీసుకోవడంతో పాటు స్వామివారికి విరాళాలు సులభతరంగా చెల్లించవచ్చునని దినేష్ గులాటి తెలియజేశారు.

ప్రతినెల లబ్దిదారులకు ఇంటివద్దనే పింఛన్లు పంపిణీ చేయాలి

తిరుపతిరూరల్, జూలై 1 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రతినెల అందిస్తున్న పింఛన్లను సచివాలయ సిబ్బంది క్రమం తప్పకుండా లబ్దిదారులకు ఇంటివద్దనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం తిరుపతిరూరల్ ఓటేరు గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, లబ్దిదారులకు పింఛన్లు అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణి జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయానేన్న లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్ళి పంఫిఛి చేయాలన్నారు. జిల్లాలో జూలై నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్సన్స్ 2.59.732 మంది లబ్దిదారులకు సుమారు రూ.111.45కోట్ల రుపాయాలు పంఫిణి చేస్తున్నామని తెలిపారు. ప్రతినెల సచివాలయ సిబ్బంది క్రమం తప్పకుండా పింఛన్లు అందజేస్తున్నారా! అని ఆరా తీసారు. ఓటేరులో లబ్దిదారు మునెమ్మకు 4వేల రుపాయాల వృద్ధాప్య పింఛన్, ఈశ్వరి సుబ్రమణ్యంకు 4వేల రుపాయాల వితంతువు పింఛన్ అందజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శోభన్‌బాబు, ఎంపిడిఓ రామచంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో భార్యను కడతేర్చిన భర్త

బాలయపల్లి, జూలై 1, ప్రభాతవార్త

బాలాయపల్లి మండలం అంబలపూడి గిరిజన కాలనీకి చెందిన బాట సిద్ధమ్మను భర్త వెంకటేశ్వర్లు మద్యం మత్తులో విచక్షణ రహితంగా కొట్టి చంపేసినట్లు బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. అంబలపూడి గ్రామంలోని సురేష్ నాయుడు మామిడి తోటలో గిరిజన జంట బాట సిద్ధమ్మ, వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా కాపల దారులుగా ఉన్నారు. రాత్రి ఇద్దరు మద్యం సేవించామని, భార్యపై తనకున్న అనుమానం, కుటుంబ కలహాలతో భార్యను కర్రలతో కొట్టి చంపానని తోట యజమాని సురేష్ నాయుడు, బంధువులకు నిందితుడు వెంకటేశ్వర్లు సమాచారం చరవాణి ద్వారా తెలిపాడు. సురేష్ నాయుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై కామినేని గోపి, సీఐ ఏ.వి.రమణ, గూడూరు డిఎస్పి గీత సంఘటన స్థలానికి చేరుకొని సిద్ధమ్మ శవానికి ఉన్న గాయాలు పరిశీలించారు. నిందితుడు వెంకటేశ్వర్లు కస్టడీలోకి తీసుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. రేపు కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యాకేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. రాపూరు మండలం పోకురిపల్లిలో మృతురాలు సిద్దమ్మ మొదటి వివాహం చేసుకుని ఇద్దరు సంతానం ఉన్నట్లు, రెండో వివాహంగా నిందితుడు వెంకటేశ్వర్లును వివాహం చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. అధికారులు ఆర్.ఐ.రూప శ్రీకాంత్, వి.ఆర్.ఓ.ఈశ్వర్ రాజు, వి.ఆర్.ఏ. లలిత, సాయిలు మృత దేహాన్ని పరిశీలించారు.

విద్యార్థుల జీవితాలతో ఆటలా...!

డిగ్రీ ఇన్సంట్ పరీక్షల హాల్ టికెట్లుపై అధికారులను నిలదీసిన విద్యార్థులు

తిరుపతి విద్య జూలై 1 ప్రభాత వార్త

ఎస్వీయూ అధికారులు డిగ్రీ విద్యార్థుల జీవితాలతో అడుకుంటున్నారని, ఇందులో భాగంగా బుధవారం నుంచి జరగనున్న ఐదవ సెమిస్టర్ ఇన్సాంట్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు జారీ చేసేందుకు నిరాకరించారని పలు కళాశాలలకు చెందిన డిగ్రీ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం ఎస్వీయూ ఎగ్జామినేషన్ సెక్షన్ వద్ద సుమారు వంద మంది ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఆందోళన చేశారు.ఎగ్జామినేషన్ డీన్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషనన్‌ను హాల్టికెట్ల విషయమై నిలదీశారు.తమకు న్యాయం చేయాలని నిలదీశారు.అనంతరం వారు మాట్లాడుతూ 2022-25 బ్యాచ్ డిగ్రీ విద్యార్థులకు సంబంధించి 5వ సెమిస్టర్ ఇన్సంట్ పరీక్షలకు ఫీజులు కట్టించుకుని హాల్ టికెట్లు జారీ చేయకుండా వర్సిటీ నూతన నిబంధనల ప్రకారం మీరు అర్హులు కాదు అంటూ చెప్పడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్సిటీ పరిధిలోని సుమారు 600 మంది విద్యార్థులు నడిరోడ్డుపై పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్ని ఆవేధన వ్యక్తం చేశారు.

- ఎట్టకేలకు దిగొచ్చిన అధికారులు

వర్సిటీ పరిధిలోని పలు డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఎగ్జామినేషన్ సెక్షన్‌లో తమకు జరిగిన అన్యాయంపై అధికారులను నిలదీశారు.దీంతో సమస్యను పరిష్కరించేందుకు ఆ సెక్షన్ అధికారులు రిజిస్ట్రార్,వీసీలతో సంప్రదించి చర్చలు జరిపారు.బుధవారం నుంచి జరగనున్న ఇన్సంట్ పరీక్షను వచ్చే వారానికి వాయిదా వేశారు.2022-25 బ్యాచ్ విద్యార్థులకు ఐదవ సెమిస్టర్ పరీక్షకు సంబంధించి హాల్టికెట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.దీంతో విద్యార్థులు హమయ్యా... అంటూ ఊపిరి పీల్చుకుని వర్సిటీని నుంచి వెనుదిరిగారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

తవణంపల్లె పీహెచ్‌సీలో ఘనంగా డాక్టర్ దినోత్సవం

తవణంపల్లె, జూలై 1 ప్రభాతవార్త: మండల కేంద్రం తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం డాక్టర్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ ఆవరణలో మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కేశవనారాయణ, డాక్టర్ మోహన్‌వేలులను పీహెచ్‌సీ సిబ్బంది, మండల వైద్యసిబ్బంది ఘనంగా సన్మానించారు. అలాగే డాక్టర్‌లు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ డే ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మండల పీహెచ్‌ఎన్ జీవకళ, మండల వైద్యసిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లె రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ

తవణంపల్లె, జూలై 1 ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం మండల విద్యాశాఖాధికారులు డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే సర్వేపల్లె రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ ఏశారు. ఇందులో భాగంగా స్థానికి మండల విద్యశాఖాధికారి కార్యాలయంలతో ఎంఈఓ హేమలత షూలను పంపిణీ చేశారు. వాటిని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే పేదలకు ఆసరా - ధనంజయయాదవ్

విజయపురం, జూలై 1 ప్రభాతవార్త:

విజయపురం మండలంలో విజయపురం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు సచివాలయ సెక్రటరీ ప్రభు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీసెల్‌అధికార ప్రతినిధి చుక్కా ధనంజయ యాదవ్, మాజీ సర్పంచ్ జయరామరాజు, కె.శ్రీనివాసరాజు, డి.సుధాకర్‌రాజు, టీడీపీ కార్యకర్తలు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుక్కా ధనంజయ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటినెలలోనే పెన్షన్‌ను పెంచి ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడిందని తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి వీడ్కోలు

విజయపురం, జూలై 1 ప్రభాతవార్త:

విజయపురం మండలం శ్రీహరిపురం ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగాపని చేసి బదిలీపై మహారాజపురం ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన చామర్తి రవిను మంగళవారం విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు రవి కృషి చేశారని ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూరలక్ష్మి, సురేష్, సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు సురేష్, చెంగమ్మ, మునిలక్ష్మి పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

విజయపురం, జూలై 1 ప్రభాతవార్త:

ఇటీవల మండల పరిధి పాత ఆర్కాడు పంచాయతీ పరిధిలో ఇళ్ళత్తూరు ఆర్కాడు కుప్పం రోడ్డుపై జరిగిన హత్య కేసులో ముద్దాయిలు ఇద్దరిని మంగళవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు నగరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపారు. ఈ నెల 23న తమిళనాడు అరుంబాకం గ్రామానికి చెందిన వి.ఎం.వెంకటేశ్వరన్‌ను అదే గ్రామానికి చెందిన వెంకటేశన్, అతని కుమారులు ప్రభు, సేతులు కలసి హత్య చేశారు. వీరిలో వెంకటేశన్‌ను జూన్ 26న అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా, మంగళవారం ప్రభు, సేతులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ముద్దాయిలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న వారిలో విజయపురం ఎస్ఐ రంగా, ఏఎస్ఐ గోవిందరాజులు, కానిస్టేబుళ్లు నరేష్, దామోధరం, ఏళుమలై, గోపి, అయ్యప్ప, మనవల్లన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

– ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, జూలై1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ విద్యాధరిలతో కలసి సిఎం పర్యటన ఏర్పాట్లపై కుప్పం మండల కార్యాలయంలో అధికారయం త్రాంగంతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. బహిరంగసభ వద్ద ప్రజలకు మంచినీరు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ బుధవారం సిఎం చంద్రబాబునాయుడు బహిరంగసభలో పాల్గొనడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారన్నారు. ఈసందర్భంగా ఏస్ ఇండస్ట్రీస్, ఈ రాయిస్, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ సంస్థలతో కడ తరపున ఎంఒయులు కుదుర్చుకుంటారన్నారు. ఈ రాయిస్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి సంస్థ అన్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ సిఎం పర్యటన ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు తొలి అడుగు సమావేశం

తొట్టంబేడు,జూలై 1 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో 'తొలిఅడుగు కార్యక్రమాలను' తొట్టంబేడు మండలం చిన్న సింగమాల పంచాయతీలోని వీరభద్రస్వామి ఆలయం వద్ద నుంచి సాయంత్రం 4.3గంటలకు ప్రారంభించుటకు శాసనసభ్యుడు బొజ్జల వెంటక సుధీర్‌రెడ్డి ఆదేశించారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ ము నిరాజానాయుడు మంగళవారం మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ పరిశీలకులు అంకయ్య చౌదరి హాజరౌతారని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సారధ్యంలో ప్రారంభించే కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరూ హాజరు కావాలని మునిరాజానాయుడు పిలుపు నిచ్చారు.

ఉప్పొంగిన పాతాళ గంగ

–పొలకుల చొరవతో తీరిన దాహార్తి

చౌడేపల్లి, జూలై 1 ప్రభాతవార్త

పాతాళ గంగ ఉప్పొంగి రావడంతో రెండు గ్రామాల దాహార్తి తీరింది. యేళ్ళ తరబడి నెలకొని వున్న మంచినీటి సమస్య తీరడంతో గ్రామస్తుల్లో ఆనందం నెలకొనింది. మండలంలోని పుదిపట్ల పంచాయతీ మిట్టూరులో దశాబ్దాల తరబడి మంచినీటి సమస్య నెలకొనింది. అదే విధంగా పంచాయతీ కేంద్రం కాటిపేరిలో బోరున్నప్పటికీ నీరులేక అగచాట్లు పడుతున్నారు. ఇటీవల మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి)దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్ళారు. ఆయన చొరవ చూపడంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మిట్టూరులో బోరువేయగా అందులో సమృద్ధిగా నీరు పడ్డాయి. కాటిపేరి రీబోర్ చేసారు. రెండు బోర్లలోనూ నీరు రావడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఇరువురికి కృతజ్ఞతలు తెలిపారు.

బృహద్వార తల్లిగా వైష్ణవీదేవి

చౌడేపల్లి, జూలై 1 ప్రభాతవార్త

శ్రీ బృహద్వార తల్లిగా వైష్ణవీదేవి భక్తులకు దర్శనమిచ్చింది. పుదిపట్ల స్వయంభు వైష్ణవీదేవి ఆలయంలో జరుగుతున్న వారాహీమాతా నవరాత్రుల సందర్భంగా 6వ రోజున ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, బృహద్వార అలంకరణ గావించారు. అమ్మవారిని దర్శించుకొన్నవారికి శత్రు దర్శేద్యం ఉండదన్న నమ్మకం భక్తుల్లో వుంది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మదనపల్లికి చెందిన భాస్కర్‌రెడ్డి, రత్నమ్మలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తర్థీ ప్రసాదాలందించారు.

కారును ఢీకొన్న ద్విచక్రవాహనం

ఒకరు దుర్మరణం, యువతికి తీవ్రగాయాలు

గంగవరం, జూలై 1, ప్రభాతవార్త :

ద్విచక్రవాహనం ఓ కారుని ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందగా మరో యువతి తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవరం అర్ధరాత్రి జరిగిన విషయం పాఠకులకు విధితమే.గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలిలా..పలమనేరు పట్టణం ఆర్‌కే వీధికి చెందిన షేక్ మస్తాన్(46)అనే వ్యక్తి మండలంలోని మేలుమాయి క్రాస్‌కు చెందిన ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగి గోవిందస్వామి కుమార్తె క్రాంతి అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లెలో నివాసం ఉంటుంది.ఈ నేపథ్యంలో క్రాంతి కుమార్తె రిత్తిక తన అమ్మమ్మ వాళ్ళ ఇంటికి సోమవారం వచ్చింది.రిత్తిక తన పుట్టింటికి వచ్చిందని క్రాంతి ద్వారా తెలుసుకున్న క్రాంతి చిరకాల మిత్రుడు షేక్ మస్తాన్ రిత్తికను తన ద్విచక్రవాహనంలో తీసుకొని పలమనేరు వైపు నుండి బెంగళూరు వైపు రహదారికి వ్యతిరేక మార్గంలో వెళ్తుండగా మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారిపై గంగవరం వంత్తెనపైకి రాగానే బెంగళూరు నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తున్న మస్తాన్,రిత్తిక దాదాపు 30 అడుగులు ఎత్తుకు ఎగిరి డివైడర్‌కు అటు వైపు పడడంతో మస్తాన్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందగా రిత్తిక కుడి కాలు నుజ్జునుజ్జై తీవ్రంగా గాయపడింది..విషయం తెలుసుకున్న సిఐ ప్రసాద్ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి తీవ్రంగా గాయపడ్డ రిత్తికను 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో పోలీసు వాహనంలోనే పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రథమ చికిత్స అనంతరం రిత్తిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకి తరలించారు.మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో కుమార షష్టి

సదుం, జూలై 1, ప్రభాతవార్త

స్థానిక గార్గేయ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం కుమార షష్టిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అల్లనేరేడు పండ్లతో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. అనంతరం విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు వెంకటరమణ శర్మ సాయి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణా రెడ్డి,సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే

పూతలపట్టు, జూలై 1, ప్రభాతవార్త

పూతలపట్టు మండలం పూతలపట్టు బజారు వీధిలో ఉన్న లోకనాథ గుప్తా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధప డుతూ ఉండగా అతనికి 146250 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుంటూరు మురళి చంద్రమోళి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి పదవి విరమణ లేదు

– అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ వినోద్ భట్

చిత్తూరు, జులై 1 ప్రభాతవార్త: ఉపాధ్యాయ వృత్తికి పదవి విరమణ వుండదని, వయస్సు రీత్యా పదవి విరమణ పొందినా నిరంతర బోధకులుగా, అనితర సాధకులుగా పని చేస్తుంటారని అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ వినోద్‌భట్ అన్నారు. అపోలో యూనివర్సిటీ సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన అధ్యాపకులు డాక్టర్ కిషోర్‌బాబు, డాక్టర్ వేలాదిరెడ్డి, డాక్టర్ పెంచలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ మెడికల్ టీచర్లకు రిటైర్డ్‌మెంట్‌తో పని లేదని, వారి శరీరంలో శక్తి వున్నంత వరకు వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు తమ సేవలను అందించవచ్చునన్నారు. 92 సంవత్సరాల వయస్సులో సైతం మెడికల్ వృత్తిని ఫ్యాషన్‌గా కొనసాగిస్తున్నవారు అనేకులు వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. ఆసస్టిన్, సిఇఒ నరేష్‌కుమార్‌రెడ్డి, జిఎం డాక్టర్ వినోద్‌కుమార్, మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రంగనాథ్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఉషా సచ్చినానంద, హ్యూమన్ రిసోర్సెస్ డిజిఎం డాక్టర్ కె.రమేష్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగమ్మకు తొలి హారతి ఇచ్చిన సికె లావణ్యబాబు

చిత్తూరు, జులై 1 ప్రభాతవార్త: చిత్తూరు గుండాలమ్మ వారి ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన గంగమ్మకు మంగళవారం తెల్లవారుజాము మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణ సికె లావణ్యబాబు తొలి హారతి ఇచ్చి జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా సికె లావణ్యబాబు గంగమ్మకు విశేష పూజలు నిర్వహించి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. చిత్తూరు నగర పరిధిలో గుండాలమ్మ గంగజాతర ఈ ఏడాదికి చివరి జాతర కావడంతో వైభవంగా జాతర నిర్వహణకు నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కృష్ణబాబుచే డిఐఎన్‌సి పరిశీలన

కుప్పం, జూలై 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు మంగళవారం కుప్పం ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఈసందర్భంగా టాటా గ్రూప్ ఏర్పాటుచేసిన డిజిటల్ నెర్వ్ సెంటర్ (డిఐఎన్‌సి)పనితీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ విధానం కంగుంది పిహెచ్‌సిలో ఎలా పనిచేస్తుందో ఆయన పరిశీలించారు. ప్రజలు ఐడి క్రియేట్ చేయించుకుని నాణ్యమైన వైద్య సేవలు పొందేలా చూడాలని ఆయన ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులు, బిపి, చక్కెర వ్యాధి, గుండె జబ్బులు, కేన్సర్, థైరాయిడ్ వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీర పాండియన్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, రాష్ట్ర వ్యాధి నిరోధకటీకాల అధికారి డా॥ దేవి, డిఎన్‌సి ఐటి మేనేజర్ కమలేష్, డిఎంహెచ్ఒ సుధారాణి పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడ్ని కలసిన జిల్లా నేతలు

కుప్పంరూరల్, జూలై 1 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పివిఎన్ మాధవ్‌ను మంగళవారం చిత్తూరు జిల్లా బిజెపి నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో వారు ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, తులసినాథ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబు, జిల్లా అధ్యక్షుడు రవికుమార్, స్టేట్ కమిటీ సభ్యులు ఆంజనేయప్ప, కాశీనాథ్, మండల అధ్యక్షులు గజేంద్ర, వడివేలు, రామచంద్ర పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన డా॥ కంచర్ల

శాంతిపురం, జూలై1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. తుమ్మిశి వద్ద హెలిప్యాడ్, తులసినాయనపల్లి వద్ద బహిరంగ సభ ప్రదేశం, స్టాల్స్ ఏర్పాట్లు తదితరాలు పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

70లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

శాంతిపురం, జూలై 1 ప్రభాతవార్త

మండలంలోని కర్లగట్ట పంచాయతీ చీమనపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ వరకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో 70లక్షలతో నూతనంగా సిమె ంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో నియోజకవర్గంలో రోడ్లు లేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, యువనేత గిరిధర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్ లెక్కల ధనంజయ నాయుడుకు ఘన సన్మానం

కల్లూరు, జూలై 1, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన లెక్కల ధనంజయ నాయుడుని మంగళవారం పోశంవారి పల్లి పంచాయితీకి చెందిన నాయకులు వాటర్షెడ్ ఛైర్మెన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ ప్రకాష్ నాయుడు, తెలుగు యువత నాయకులు కింగ్ హరి, సీనియర్ నాయకులు విసి వడ్డిపల్లి సురేఖ, డిల్లి, శివ తదితరులు అభినందనలు తెలియచేసారు.

పనిచేసే చోటువద్దకే పింఛను

చౌడేపల్లి, జూలై 1 ప్రభాతవార్త

ఫించను పంపిణీ కూలీ పనులకు అడ్డుకారాదుకొ న్నారా అధికారులు...ఉదయాన్నే పనికి వెళ్ళే వారిని గుర్తించి వారివద్దకే వెళ్ళి పంపిణీ చేసి శభాష్ అనిపించుకొన్నారు... మండలంలోని పెద్దయల్లకుంట్ల పంచాయతీకి చెందిన కొందరు మహిళా కూలీలు ఫించను కోసం ఎదురు చూడ కుండా పొలాల వద్దకు కూలీ పనులకు వెళ్ళారు. అలాంటి వారిని గుర్తించిన పంచాయతీ తేదేపా అధ్యక్షుడు సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి లోకేష్‌లు ఉదయాన్నే పొలాల వద్దకు చేరుకొన్నారు. ఫించనుదారులను పిలిచి మరీ వారికి ప్రభుత్వమందించే రూ. 4వేలనందించారు. ఫించనందించడంలో వాయిదాలు వేసుకోకుండా ఫించనుదారులెక్కడుంటే అక్కడికి వెళ్ళి మరీ అందించిన వారిద్దరినీ పలువురు అభినందించారు.

ఆటో బోల్తా : ఐదుగురికి గాయాలు

చౌడేపల్లి, జూలై 1 ప్రభాతవార్త

ఆటో బోల్తా పడి 5గురు గాయాలపాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. చౌడేపల్లి–బోయకొండ ప్రధాన రహదారిలో బోయకొండ నుంచి వస్తున్న ప్రయాణీకులను తరలించే ఆటో బిసికాలనీ వద్దగల మారెమ్మ ఆలయం వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలలో బోయకొండ గంగమ్మ దర్శనానికి వెళ్ళి వస్తున్న సోమల మండలం నంజంపేట విజయ్(48), అహమ్మద్‌భాషా(53), వడ్డిపల్లి రమణ(48) మరో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని స్థానికులు 108సిబ్బంది హరి, ప్రసాద్‌లద్వారా మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఆటోలో 11మంది ప్రయాణిస్తున్నట్లుగా తెలిసింది. మద్యం సేవించి ఆటోను నడపడం వల్లనే ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు తెలిపారు. ఎస్ఐ నాగేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు తెప్పిస్తా : ఎమ్మెల్యే

కేవీబీ పురం, జూలై 1 ప్రభాతవార్త:

కేవీబీపురం మండలంపెద్ద మండలం అని అటువంటి ఈ మండలానికి ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చడంలో నా వంతు మంజూరు చేయిస్తున్నానని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. మండల కేంద్రమైన కేవీబీ పురంలో ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్ అధ్యక్షతన ఎంపీడీవో మాలతి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో అన్ని మండలాల కంటే కేవీబీ పురం మండలం పెద్ద మండలం అని, అటువంటి ఈ మండలానికి ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చడంలో నా వంతు మంజూరు చేయిస్తున్నానని, అభివృద్ధి పనులను చేయించాలని అధికారులను సర్పంచ్‌లను ఎంపీటీసీలను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలో సచివాలయ పరిధిలో రైతులకు సంబంధించిన గోడౌన్ల ప్రారంభించడానికి సిద్ధపడాలన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ మునికుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీలు ఆరె, కోటమంగళంపల్లి, లైను పూర్తి చేస్తున్నామని నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సర్పంచ్‌లు , నాయకులు సహకరించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా తక్షణం రెవెన్యూ అధికారులు వారికి సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఎంపీడీవో, జడ్పీటీసీ మూర్తి, మునెమ్మ, సుబ్బయ్య, కళావతి, వైస్ ఎంపీపీలు దేరాల శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం ఇందిరా, పశు సంవర్ధకశాఖఅధికారి గుణశేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయ డీఈఓగా సాగర్‌బాబు బాధ్యతల స్వీకరణ

కాణిపాకం, జూలై 1 ప్రభాతవార్త: కాణిపాకం స్వయంబు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం డిప్యూటీ ఈఓగా కె.సాగర్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి డిప్యూటీ ఈఓగా విధులు నిర్వహిస్తున్న వాణి ఇక్కడ నుండి బదిలీ కావడంతో గత ఏడాది కాలంగా డిప్యూటీ ఈఓ పోస్తు ఖాళీగా వుంది. ఈనేపథ్యంలో ఒంగోలు మాలకొండ దేవస్థానం ఈఓగా విధులు నిర్వహిస్తున్న కె.సాగర్‌బాబును కాణిపాకం ఆలయ డిప్యూటీ ఈఓగా ప్రభుత్వం నియమించింది.ఈమేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

కేవీబీ పురం, జూలై 1 ప్రభాతవార్త:

మామిడి కాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని మండల కేంద్రంలోని ఆగ్రో కంపెనీ జూస్ ప్యాక్టరీ యాజమాన్యానికి తహసీల్దార్ రోశయ్య పేర్కొన్నారు. కేవీబీ పురం మండలానికి తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన ఎం.రోశయ్య మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం మామిడి రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తెలుసుకుని శ్రీ దేవరాజ్‌ఆగ్రో మామిడి కాయ జూస్ కంపెనీని మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంపెనీ యాజమాన్యం వారితో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఫ్యాక్టరీ స్థితిగతులను ఆయన ఆరా తీశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, పంచాయతీ వీఆర్‌వో కార్యదర్శులు పాల్గొన్నారు.

ఠంఛన్‌గా పింఛన్ పంపిణీ

ఎంఎల్‌ఏ పులివర్తి నాని

చంద్రగిరి, జూలై 1 ప్రభాతవార్త:

తెలంగాణ సిఎంను కలసిన ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త

తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం శ్రీకాళహస్తిశాస నసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినారు.ఈ సందర్భంగా ఆయన శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలు అందించారు.అలాగే శ్రీకాళహస్తిలో ప్రసిద్ధి గాంచిన కలంకారి కళాఖండంతో సత్కరించారు. ఈ సంద ర్భంగా సుధీర్‌రెడ్డి ప్రసిద్ధి చెందుతున్న వాయులింగేశ్వరుని దర్శనానికి రావాలని ఆహ్వానించారు. ఇక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి వివరిస్తూ ఆలయానికి అత్యధిక శాతం తెలంగాణ నుంచి భక్తులు వస్తున్నారు. వారి సౌకర్యార్థం ప్రభుత్వం తరఫున అతిథి గృహాలు నిర్మాణానికి సహకరించాలని కోరారు. దేవస్థానం స్థలం కేటాయిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ఆయన పరిశీలిం చిచర్యలుతీసుకుంటామన్నారు. ఎంఎల్ఏతో పాటు తెలుగుదేశం నాయకుడు కన్నలి ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

ఎల్లమ్మకు సారె అందించిన మాజీ ఎంఎల్ఏ

శ్రీకాళహస్తిరూరల్,జూలై 1 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం కొత్త వీరాపురం పంచాయతీ వడ్డిమిట్టలో వెలసిన గ్రామ దేవత రేణుకమ్మ జాతర సందర్భంగా మంగళవారం మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారె అందించారు. మాజీ ఎంఎల్ఏ పట్టు వస్త్రాలు తీసుకురాగా గ్రామంలో వైకాపా నాయకులు సంబరాలు జరుపుకున్నారు. గ్రామం పొలిమేరల్లోంచి మేళ తాళాలతో స్వాగతం పలికారు. యువకులు ఆడుతూ పాడుతూ స్వాగతం పలికారు.ఆయనకు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు చిన్నయ్య,వర్మ,గోపి ఏర్పేడు మండల నాయకులు కూనాటి రమణ్యయాదవ్, పాతవీరాపురం మునిరత్నం రెడ్డి, అంజిమేడుకు చెందిన శంకర్‌రెడ్డి, సర్పంచ్ మోహన్‌రెడ్డి,లోకనాథ్‌రెడ్డి,భాస్కర్ రెడ్డి,రాజారెడ్డి, చెంగల్‌రాయరెడ్డి, గురువారెడ్డి, మునిరత్నం రెడ్డి,సురేఖ, అయ్యప్ప తదితరులున్నారు.

మూడు ట్రాక్టర్లు: జెసిబి స్వాధీనం

తొట్టంబేడు, జూలై 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి సమీపంలోని తొట్టంబేడు మండలం ఆర్థనారీశ్వరాలయం వద్ద స్వర్ణముఖి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి మంగళవారం తెలిపారు.మూడు ట్రాక్టర్లను, ఒక జేసిబి తో స్వర్ణముఖి నదిలోని ఇసుకను తరలిస్తుండగా ముందుగా అందిన సమాచారం మేరకు ఆకస్మికంగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. స్వర్ణముఖి నది నుంచి ఇసుకను తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాడ వాడల్లో మార్కెటింగ్ కమిటి మాజీ చైర్మెన్ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు జన్మదిన వేడుకలను వాడ వాడల్లో ఘనంగా నిర్వహించారు.మంగళవారం ఉదయం నుంచి పట్టణం, మండలం,తొట్టంబేడు మండలాల్లో తెలుగుదేశం అభిమానులు,కుటుంబసభ్యులు అన్నదానాలు,సామాజిక కార్యక్రమాలను ఆచరించారు. ఉదయం చెంచయ్యనాయుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.వేదపండితులు ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.అభిమానులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. కాగా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు సారధ్యంలో భారీ ఎత్తున కేక్ కట్ చేసారు.ఆయన్ను దుశ్శాలువలతో సత్కరించారు.మిఠాయిలు పంచిపెట్టారు. శుభాకాంక్షలను తెలిపారు.శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు కేక్ అందించారు.ఎన్‌టి ఆర్ కూడలి వద్ద చెంచయ్య యూత్ సారధ్యంలో ఏర్పాటు చేసారు. కాసరం రమేష్, గంగల పూడి హరి,కృష్ణమనాయుడు,సిద్దులయ్య,మనోహర్,మునిశేఖర్,తెలుగుదేశం పార్టీ నాయకులు సారధ్యంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు.కాగా శ్రీకాళహస్తి మండలంలోని వాంపల్లి, పల్లం పేటల్లో రంగినేని చెంచయ్య యూత్ సారధ్యంలో కేక్ కట్ చేసారు.అన్నదానం చేసారు.

పెన్షన్ల పంపిణిలో పారదర్శకత: పొద్దుపొడవక ముందే లబ్ది

తొట్టంబేడు,జూలై 1 ప్రభాతవార్త

ప్రతి నెల 1వ తేది సూర్యుడు పొద్దుపొడవక ముందే లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం కూటమి ఒక్కటేఅని మండల నాయకుడు గాలి మురళి నాయుడు అన్నారు. మంగళవారం ఇలగనూరు గ్రామంలో పెన్షన్ల పంపిణిలో ఆయన పాల్గొన్నారు. ఏడాదిగా పొద్దుపొడవక ముందే లబ్దిదారుల ఇళ్ళకు వచ్చి అందిస్తున్నారన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో పెన్షన్ రూ.4వేలు , వికలాంగులకు రూ.6వేలు ప్రతి నెల ఇంటింటికి వెళ్ళి అందిస్తున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. నాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌ను అందించుటకు ప్రణాళికలు రూపొందించారన్నారు.ఈ కార్యక్రమాల్లో విఆర్ఓ చరిష్మా,సర్వేయర్ ఆరిఫ్‌ఖాన్, గోగినేని భాస్కర్‌నాయుడు,నాని తదితరులు పాల్గొన్నారు.

పాగాలిలో రక్తదాన శిబిరం

శ్రీకాళహస్తి రూరల్,జూలై 1 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం పాగాలిలో వెలసిన రాక్‌మెన్ కంపెనీ చైర్మెన్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కంపెనీ కార్మికులు మ ంగళవారం ఏర్పాటు చేసారు. రక్త సేకరరణకు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నుంచి సిబ్బంది హాజరయ్యారు.కంపెనీ చైర్మెన్ డాక్టర్ బ్రిజ్‌మోహన్‌లాల్ మన్‌జల్ జన్మదిన సందర్భంగా రాక్‌మెన్ సిబ్బంది 70 యూనిట్ల రక్తాన్ని అందించారు.ఏరియా ఆసుత్రికి చెందిన డాక్టర్‌మురళికృష్ణ,డాక్టర్ మధు, సుజాత,ల్యాబ్‌టెక్నిషియన్లు తాజిదా,జయబాలాజి లక్ష్మణ్ సుభాష్‌లు హాజరై రక్తన్ని తీసుకున్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

తిరుపతి హెల్త్, జూలై 1 ప్రభాతవార్త ః

ఎస్వీ వైద్య కళాశాల , రుయా ఆస్పత్రి, క్లినికల్ లెక్చరర్ గ్యాలరీ ప్రాంగణంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రభు ఆధ్వర్యంలో, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా అధ్యక్షతనలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైద్యులు, యూజీ, పీజీ వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఆధార్ స్వచ్ఛంద సేవా సంస్థ రఫీ, వారి సిబ్బంది, ఎస్వీ వవైద్య కళాశాల పీఆర్వో వీర కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు చైన్ లాక్కెళ్లిన దొంగను పట్టుకున్న జగన్

సత్యవేడు, జూలై 1 ప్రభాతవార్త:

సత్యవేడు పట్టణం కుమ్మరగుంట కాలనీ పాపానాయుడు వీధిలో నివాసం ఉన్న వృద్ధురాలు మెడలో నుంచి పట్టపగలే చైను లాక్కెళ్లిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా.... పాపానాయుడు వీధిలోనాగమ్మ నివాసం ఉంటుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం బజారుకు వెళ్లి నిత్యావసర వస్తువులు తీసుకుని నడుచుకుంటూ ఇంటికి వెళుతుంది. ఇదే సమయంలో వృద్ధురాలు నాగమ్మమెడలో బంగారు చైను దుండగుడు కన్ను పడింది. ఈ క్రమంలో మరి కాసేపట్లో ఇల్లు చేరనుండగా నడుచుకుంటూ వెళుతున్న వృద్ధురాలు నాగమ్మ మెడలోని బంగారు చైనును పాపానాయుడు వీధిలో దుండగుడు లాక్కొన్ని పరుగులు తీశారు. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకుడు మురళి(చికెన్) చిన్న) కుమారుడు జగన్ దీన్ని గమనించి ద్విచక్రవాహనం ద్వారా దుండగుడు వెంట పడ్డాడు. చెన్నై మార్గంలో చాముండేశ్వరి థియేటర్ సమీపంలో పట్టుకున్నారు. తదనంతరం టీడీపీ నాయకుడు మురళి, జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ సమక్షంలో బంగారు చైనును సహా దొంగను స్థానిక ఎస్ఐ రామస్వామికి అప్పగించారు. అయితే దొంగ నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు చైను వెంటనే బాధితురాలు నాగమ్మకు పోలీసులు అప్పగించారు. బంగారు చైను లాక్కెళ్లిన దుండగుడు తమిళనాడుకు చెందిన నెమ్మలూరు పెద్ద దళితవాడ వాసి ప్రతాప్(36) వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

నిబంధనలకు విరుద్ధంగా స్టిక్కర్లు వేసుకుంటే చర్యలు

-తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్

తిరుమల,జూలై 1ప్రభాతవార్తప్రతినిధి: సమాజంలో ప్రజలసేవలో ఉండే పోలీస్, ప్రెస్, ఆర్మీ,టిటిడి ఉద్యోగులమంటూ కొందరు నకిలీ వ్యక్తులు వాహనాలకు ఆయా స్టిక్కర్లు వేసుకుని నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. నకిలీ వ్యక్తులతో పోలీసులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. ఎవరు పోలీసులు, ఎవరు ప్రెస్, ఎవరు టిటిడి ఉద్యోగులు,ఎవరు ఆర్మీ తెలియక తికమకపడుతున్నారు.ఆయా వాహనాల్లో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ నేతృత్వంలో తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ , ఏఎస్ఐ చెంగయ్య తమ సిబ్బందితో తిరుమలలో మంగళవారం ఉదయంనుండి వాహనాల తనిఖీ చేశారు. ఎలాంటి సంబంధంలేని వ్యక్తులు ప్రెస్, పోలీస్, టిటిడి, ఆర్మీ పేర్లతో వాహనాలకు స్టిక్కర్లు వేసుకుని ఉండటాన్ని గమనించి తొలగించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి స్టిక్కర్లు వేసుకుని తిరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ విజయకుమార్ తెలిపారు.

జగన్మోహన్‌రెడ్డిని యువత నమ్మే పరిస్థితి లేదు

– శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

తిరుపతి (క్రీడ), జూలై 1, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రంలోని యువత ఎవరూ నమ్మే పరిస్థితి లేదని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. తాడేపలి ్లలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన యువజన విభాగం సమావేశంలో కూటమి ప్రభుత్వాన్ని ప్రజా వ్యతిరేక ప్రభుత్వమంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను శాప్ ఛైర్మన్ తీవ్రంగా ఖండించారు. యువత భవిష్యత్తుతో ఆటలాడుకున్న సైకో జగన్ యువతను తీర్చిదిద్దుతామనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందన్నారు. నీ ఐదేళ్ల పాలనలో ఏం చేశావని ఇప్పుడు యువత కోసం మాట్లాడుతున్నావంటూ దుమ్మెత్తిపోశారు. యువజన మీటింగులు పెట్టే అర్హత నీకు ఎక్కడిదంటూ ప్రశ్నించారు. యువత సమావేశాలు అని రౌడీ షీటర్లతో మీటింగ్ పెట్టడం అత్యంత హేయమన్నారు. యువత నిన్ను నమ్ముతారనుకోవడం నీ భ్రమని అన్నారు. నీ హయాంలో ఒక్క జాబ్ నోటిఫికేషన్ అయినా ఇచ్చావా, మెగా డీఎస్సీని ప్రకటించావా అంటూ శాప్ ఛైర్మన్ ధ్వజమెత్తారు.

కనిపించే దేవుళ్లే వైద్యులు....

రేణిగుంట జూలై 1 ప్రభాతవార్త

వైద్యులు నిజమైన దైవ స్వరూపులు అని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం రేణిగుంట రైల్వే ఆసుపత్రి నందు రైల్వే విశ్రాంత ఉద్యోగులు సి ఆర్ ఎస్ రైల్వే ఆసుపత్రి సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహనా పఠాన్, డాక్టర్ చంద్రశేఖర్ , డాక్టర్ హిమజ, డాక్టర్ వెంకట పవన్, డాక్టర్ రామ్మోహన్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ వైద్యులంతా కంటికి కనిపించే దైవ స్వరూపులు అన్నారు. కొంతమంది వైద్యులు ధనాపేక్ష వల్ల నిరుపేదలకు సేవలు చేయకుండా డబ్బే ప్రధానంగా భావించి వైద్యులకు చెడ్డ పేరు తెస్తున్నారన్నారు. సొంత లాభం కొంత మానుకొని వైద్యులంతా వైద్యాన్ని అమ్ముకోకుండా వైద్య సేవ చేయాలని విజ్ఞప్తి చేశారు. వైద్యులను సన్మానించిన వారిలో రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేశం, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి జయంత్ కుమార్, బ్రాంచ్ కోశాధికారి అన్బు, రేణిగుంట మండల కో ఆప్షన్ మెంబర్ అసం, రిటైర్ స్టేషన్ సూపరింటిండెంట్ వై జె రావు, వర్కింగ్ అధ్యక్షులు పి ఆర్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి జ్ఞాన శేఖర్, రవీంద్రబాబు, రాజేంద్రన్, అప్ప రెడ్డి, షణ్ముగం, జయశీలన్, రవీంద్ర, షరీఫ్ తదితరులు ఉన్నారు..

తలుపు తట్టిన పింఛన్లు....

రేణిగుంట జూలై 1 ప్రభాత వార్త

రేణిగుంట మండలంలో గ్రామ గ్రామాన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంగళవారం ఉదయం తెల్ల వారకముందే ఎన్డీఏ కూటమినేతలు అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి తలుపులు తట్టి లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. మండలంలో సాయం త్రానికి 95 శాతం పింఛన్లు అందజేశారు. రేణి గుంట మండలం వెంకటాపురం పంచాయతీ నందు బిజెపి యువ నాయకులు వెంకటాద్రి యాదవ్ అధికారులతో కలసి ఇంటింటికి తిరిగి పింఛన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు నిష్పక్షపాత పాలన అందిస్తున్నదన్నారు. కేంద్రంలో మోడీ నాయకత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు చేస్తున్న సేవలు అనిర్వచనీయమన్నారు.

డాక్టర్ నిర్మల రాజా రామ్‌కు సేవా రత్న అవార్డు

రేణిగుంట జూలై 1 ప్రభాతవార్త

అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే పి సి ఎం డి డాక్టర్ నిర్మల రాజారామ్ ఐ ఆర్ ఎం ఎస్ కు రేణిగుంట సి ఆర్ ఎస్ విశ్రాంత ఉద్యోగుల కార్యదర్శి విజయ్ కుమార్ జాతీయ సేవారత్న ధ్రువీకరణ పత్రం 2025 ను సికింద్రాబాద్ నందు అందజేశారు. ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల శ్రీవారి ప్రసాదాలను, అదేవిధంగా తిరుచానూరు శ్రీ అమ్మవారి ప్రసాదాలతో పాటు పసుపు, కుంకుమ, కంకణాలను అందజేసి శాలువ కప్పి పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ వైద్యులు అంకితభావంతో పనిచేస్తూ డాక్టర్ నిర్మలా రాజారాం లాగా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు వైద్యపరమైన సహాయం చేయాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

భక్తి భావం బాల్యం నుంచే రావాలి.

తమ్మినేని వెంకటేశ్వర్లు

తిరుపతి (విద్య), జూలై 1 ప్రభాతవార్త

పూరీలోని జగన్నాథ రథయాత్ర సందర్భంగా గీతం చిన్నారులు ఇస్కాన్ ధర్మ బృందంతో కలిసి సనాతన ధర్మ పరిరక్షణలో తమ వంతు భాగంగా జగన్నాథ రథయాత్రని పాఠశాల ఆవరణంలో నెలకొల్పి పూరీని ప్రత్యక్షంగా పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రభు శ్రీధన గోపాల్ జగన్నాథ రథయాత్రని పాఠశాల ఆవరణంలో ప్రదర్శించి విద్యార్థులతో భక్తి భావాలను భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భక్తి భావం బాల్యం నుంచే రావాలని చిన్నారుల వయసుతోపాటు భక్తి పెరిగినప్పుడే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పూరి జగన్నాథ రథయాత్రలో పాల్గొన లేరని తమ పాఠశాల విద్యార్థుల చేత ఏర్పాటు చేయబడిన దేవతామూర్తులు,ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రథయాత్ర పూరీ జగన్నాథుని సన్నిధిలోకి విద్యార్థులను తీసుకువెళ్లినట్లు అనిపించింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ పాలడుగు విజయ ఇస్కాన్ ప్రభువులను ఘనంగా సత్కరించారు.

జేఏసీ ఆధ్వర్యంలో స్వాగత పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి (విద్య), జూలై 1 ప్రభాతవార్త

2025-26 విద్యా సంవత్సరానికి సంబందించి నూతనంగా జాయిన్ అవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎపి స్టూడెంట్స్ జెఏసి ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో రాష్ట్ర అధ్యక్షులు హేమద్రి యాదవ్ చేతుల మీదుగా స్వాగత పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హేమద్రి యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ విద్యా సంవత్సరం చదువులలో బాగా రాణించి దేశంలోనే, ఆంధ్రప్రదేశ్ విద్యలో అగ్రగ్రామిగా ఉండేలా చేయాలనీ కోరుతూ విద్యార్థులకు ఏ సమస్య ఉన్న రాష్ట్రం లో,ఉన్న ఆ జిల్లాలో ఉన్న ఎపి స్టూడెంట్స్ జెఏసి జిల్లా అధ్యక్షులు,కమిటీ దృష్టికి తీసుకువస్తే మీకు తోడుగా ఏపి స్టూడెంట్స్ జెఏసి ఉంటూ,మీ సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేష్ రెడ్డి,సురేష్ యాదవ్, వెంకటేష్,జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో పెన్షన్ల పంపిణి

శ్రీకాళహస్తి రూరల్,జూలై 1 ప్రభాతవార్త ఏర్పేడు మండలం పాపానాయు డుపేటలో ప్రభుత్వం నిరుపేదలకు అందించిన పెన్షన్లను మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు అందించే పెన్షన్లను ఒకట తేదీ క్రమం తప్పకుండా అందించుటకు ముఖ్యమంత్రి నారాచంద్రబా బునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. కాగా ఏర్పేడు మండలంలోని బండారుపల్లి గ్రామంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి సారధ్యంలో ఎన్‌టి ఆర్ భరోసా పెన్షన్లను వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దకు వెళ్ళి పెన్షన్లను అందించారు.ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి మునెయ్య, టిడిపి నేతలు కృష్ణప్ప మొదలి,అర్జున్‌బాబు,రవికుమార్, సూరకాని శీను వరదరాజు,వంశీ కుమార్,లోక,సుబ్రమణ్యం యాదవ్,శివశంకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ధనంజయులు,బత్తిరెడ్డి, వెంకటేశ్ గురవయ్య యాదవ్, చిరంజీవులు, హరీష్, జయరాం రెడ్డి సచివాలయ సిబ్బది పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

విభేదాలు విస్మరించి...పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

చిగురువాడ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి

తిరుపతిరూరల్, జూలై 1 ప్రభాతవార్త: పంచాయతీలోని అన్ని పార్టీల నాయకులు విభేదాలు విస్మరించి, చిగురువాడ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి ముత్యాల లక్ష్మీదేవి కో రారు. మంగళవారం తిరుపతిరూరల్ చిగురు వాడ గ్రామ పంచాయతీలో కార్యదర్శి లక్ష్మీ దేవి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలో పలు సమస్యలపై చర్చించారు. కొత్తూరులో నీటి సమస్య ఉందని, వీదిలైట్లు వెలగడం లేదని, చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని కోరారు. గతంలో జరిగిన ఆరోపణలపై చర్చించాలని కొంతమంది డిమాండ్ చేయగా, గతంలో జరిగినవాటిని పదేపదే లేవనెత్తడం సరికాదన్నారు. పంచాయతీలో వివిధ పార్టీల నాయకుల మధ్య విభేదాలు ఉండటంతో ఇక్కడ పని చేయడం తలనొప్పిగా ఉందని కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వార్తాల శ్రీనివాస్, వార్తాల శివ యాదవ్, మురళి, భాస్కర్, వైకాపా నాయకులు ముచ్చేలి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం

తిరుపతి (రవాణా), జూలై 1 ప్రభాతవార్త

అమరగాయకుడు,తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. ప్రతినెలా మొదటిన తిరుపతిలోని ఆయన విగ్రహానికి రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేయడం, అభిషేకాలు, పూజలు,పూలమాలలతో గుర్తుచేసుకోవడం జరుగుతుంది. జూలై 1న మంగళవారం ఉదయం ఘంటసాల విగ్రగహానికి విశేష పుష్పాంజలి ఘటించారు. ఘంటసాల తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని కొనియాడుతూ నగరంలోని భవానీనగర్‌కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు,ఘంటసాల అభిమానులు కొట్టేసుబ్రమణ్యంరెడ్డి, కెఎన్ రాజా, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి,అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పాపద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య,జనార్దన్‌రెడ్డి, సురేష్‌స్వామి, బ్యాంకు విశ్రాంత ఉద్యోగి పద్మనాభం వినాయకరెడ్డి,శాంబోలు హరినాథ్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గాయకుడు సోము ఉమాపతిని ఘనంగా సన్మానించారు.

నూతన చీఫ్ మాధవన్ పేరున బిజెపి సంబరాలు

తిరుపతి (రవాణా), జూలై1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బిజెపికి నూతన జవసత్వాలు కలిగిస్తూ మాజీ ఎంఎల్‌సి పివిఎన్ మాధ వ్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగించడంతో తిరుపతిజిల్లా కేంద్రంలో బిజెపి సంబరాలు మంగళవారంజరుపుకున్నారు.స్థానిక గోవిం దరాజస్వామి ఆలయ ఉత్తర మాఢవీధిలో మాధవ్ ప్లెక్సీ ఏర్పాటుచేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథరెడ్డి, నేతలు లోకప్రభా కర్‌నాయుడు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సుభాష్, రాజశేఖర్‌రెడ్డి, బంకు చంద్రారెడ్డి, సుధాకర్ ,కరణ్, నాగేంద్రశర్మ, పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి,బిజెపి స్థానాలు కైవశం చేసుకుంటుందన్నారు

ఐదవ సెమిస్టర్ ఇన్స్టెంట్ పరీక్షలు వాయిదా

తిరుపతి (విద్య), జూలై 1 ప్రభాతవార్త

ఎస్వీయూ పరిధిలో డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్సంట్ పరీక్షలు నాలుగు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్టు పరీక్షల నియంత్రణాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై నెల 2వ తేదీన ప్రారంభం కావాల్సిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఇన్స్టెంట్ పరీక్షలు జూలై 7వ తేదీ నుంచి జరుగుతాయని, పరీక్షల నూతన షెడ్యూల్ ను వర్సిటీ వెబ్సైట్లో ఉంచినట్లు తెలియజేశారు.

అప్పులున్నా హామీలు నెరవేరుస్తున్నాం.

– ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి (విద్య), జూలై 1 ప్రభాతవార్త

ఎన్నికల హామీలను ఏడాదిలోనే 85 శాతం నెరవేర్చిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.ఎన్టీఆర్ భరోషా పెన్షన్లను మూడువ డివిజన్ లోని ప్రగతీనగర్ లో ఎమ్మెల్యే లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి పంపిణీ చేశారు. ఎన్డీఏ కూట

టిడిపి అధ్యక్ష పదవి ఎంపికలో నల్లపరెడ్ల వ్యూహం

కోట, జులై 1 ప్రభాతవార్త: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడి ఎంపికలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ పదవికి తొలి నుంచి జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్‌తో పాటు మండల మాజీ అధ్యక్షుడు సర్వోత్తమరెడ్డి, పాదర్తి కోటేశ్వరరెడ్డి, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి తీగల సురేష్‌బాబు పోటీ పడుతూ వచ్చిన విషయం తెలిసింది. అధ్యక్ష పదవి ఎంపికలో పోటీపడుతుండటంతో నియోజకవర్గ పరిశీలకులు శివకోటారెడ్డి వంద మంది ప్రజాప్రతినిధుల అభిప్రాయ సేకరణ చేపట్టి పార్టీ అధిష్టానానికి పంపించారు. అయితే ఆ పదవి పోటీలో లేని సీనియర్ నాయకుడు పలగాటి భాస్కర్‌రెడ్డిని వరించింది. ఈ పదవి భాస్కర్‌రెడ్డికి వచ్చేటట్లు స్థానిక నల్లపరెడ్లు తమ రాజకీయ చతురత ప్రదర్శించి ఎమ్మెల్యేపై ఒత్తిళ్లు తీసుకురావడంతో ఆయన కూడా చేసేదేమీ లేక అన్ని వర్గాల నాయకులను సర్దుబాటు చేశారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ పదవి రెడ్డి సామాజికవర్గానికే ఉండాలని ముందు నుంచి నల్లపరెడ్లు పావులు కదుపుతూ వచ్చారు. చివరికి వారు అనుకున్నదే సాధించారని రాజకీయ వర్గాలు చెప్పుకుంటున్నాయి. అయితే ఒక దశలో ఈ పదవిని జలీల్ అహ్మద్‌కే ఇస్తారని బలంగా ప్రచారం జరిగింది. కానీ, ఊహించని విధంగా మండల అధ్యక్ష పదవి రెడ్డి సామాజిక వర్గానికి వెళ్లింది. అయితే పార్టీ జెండాలు మోసే వారికి పదవి దక్కకపోవడంతో కొంతమంది నిరాశలో ఉండిపోయారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడాల్సిన అవసరం లేదని కొందరు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పదవి భాస్కర్‌రెడ్డికి ఇవ్వడం న్యాయమే అని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. భాస్కర్‌రెడ్డి పార్టీలో అందరితో సయోధ్యగా ఉంటారన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో ఉంది. భాస్కర్‌రెడ్డికి అటు ఎమ్మెల్యే సునీల్‌కుమార్, ఇటు నల్లపరెడ్లకు ముఖ్య అనుచరులుగా ఉంటూ వస్తున్నారు.

గూడూరు డివిజన్

రైలు ఢీకొని టీడీపీ నాయకుడు మృతి

గూడూరు, జూలై 1 ప్రభాతవార్త: గూడూరు వీరారెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన వెంకటసుబ్బయ్య (48) అనే వ్యక్తి స్థానిక 27వ వార్డు టీడీపీ కార్యదర్శిగా ఉంటున్నాడు. జీవాలను పెంచుతూ పాడిరైతుగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం గాంధీనగర్ సమీపంలోని రైలుపట్టాల వద్ద "జీవాలను మేతకు తీసుకువెళ్లి దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అతను మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రగతి సేవా సంస్థచే జాతీయ డాక్టర్ల దినోత్సవం

గూడూరు, జూలై 1 ప్రభాతవార్త: ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు 7 మంది ప్రముఖ డాక్టర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ ప్రతి సంవత్సరం డాక్టర్స్ డే, మహిళా దినోత్సవం నర్స్ డే ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా డాక్టర్లకి సన్మానం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం సన్మాన గ్రహీతలు డాక్టర్ సంపూర్ణమ్మ, డాక్టర్ వి. సుజిత, డాక్టర్ రమేష్, డాక్టర్ హరీష్ కుమార్ రెడ్డి, డాక్టర్ స్వాతి, డాక్టర్ హెలెన్ స్మైలేస్, డాక్టర్ రాజేష్ కుమార్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ జరీనా బేగం, డాక్టర్ రాజా, ఆర్ఎంఓ ప్రసన్న, బ్లడ్‌బ్యాంక్ మోలా ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు వెంకటేశ్వరరావు, పోతిరెడ్డి పెంచలయ్య, డిష్ నాగరాజు, తూపిలి యశ్వంత్, శీను, కృష్ణారెడ్డి, విజయ్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

కోట, జులై 1 ప్రభాతవార్త: ఆరోగ్యం బాగుండాలంటే ఆహారం నాణ్యతగా ఉండాలి. తినే తిండి రసాయన రహితంగా ఉండాలి. అందుకే సేంద్రియ విధానంలో పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్ చెప్పారు. సోమవారం మండల పరిధిలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం, కోట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొందరు రైతులు పొలాల వద్దనే విక్రయిస్తున్నారని తెలిపారు. సీజన్ల వారీగా పండే పండ్లను కూడా రహదారుల పక్కన అమ్ముతున్నారని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు సోకడానికి రసాయనాలే కారణమన్నారు. విత్తన దశ నుంచి వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. పంట కోసే ముందు రసాయనాలు చల్లుతున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వలన చాలా రుగ్మతలు తగ్గుతాయన్నారు. వీటిలో రసాయనాల వాడకం ఉండదన్నారు. ప్రొటిన్లు, విటమిన్లు శరీరానికి బాగా అందుతాయన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడటం, వాతావరణ మార్పులను ప్రభావితం చేయడం, పర్యావరణంపై ఉష్ణ తాప ఒత్తిడిని తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

గూడూరు, జూలై 1 ప్రభాతవార్త: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం పొందుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ఏద్దేవా చేశారు. అనంతరం నూతన చౌక దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమంత్ కుమార్ రెడ్డి, ఇందుకూరు శ్రీకాంత్‌రెడ్డి, ముప్పాల గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే సంక్షేమం సాధ్యం : ఎమ్మెల్యే

గూడూరు, జూలై 1 ప్రభాతవార్త: పట్టణంలోని నల్లజాలమ్మ వీధిలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పెన్షన్దారుల ఇంటికి వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రతినెల సజావుగా ఎటువంటి అవినీతికి తావు లేకుండా జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, గత ప్రభుత్వంలో పెన్షన్ దారులకు ఇస్తున్న మొత్తాలను పెద్ద ఎత్తున పెంచి పెన్షన్ దారులకు అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సున్నా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు, జూలై 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సున్నా వడ్డీ రుణాలను పొదుపు సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తెలిపారు. మంగళవారం మెప్మా ఆర్‌పిలు 49 మందికి ఒకొక్కటి రూ. 32,999 విలువ చేసే సామ్‌సంగ్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి చంద్రబాబునాయుడు చాలా ఏళ్ల క్రితమే మహిళా పొదుపు సంఘాలను ప్రోత్సహించారని తెలిపారు. మెప్మా ఆర్‌పిలకు ట్యాబ్‌లు ఇవ్వడం వల్ల వాళ్లు మరింత మెరుగ్గా తమ కార్యకలాపాలను నిర్వహించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎం.మంజునాథ్ గౌడ, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ షణ్ముగ రెడ్డి, పుత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.ఎస్.గణేష్, పట్టణ, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్.ధనపాల్, ఎ.బాలాజీ, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సప్పరంలో అరునుని దివ్యదర్శనం

శ్రీకాళహస్తి, జూలై 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం అర్జునుడు సప్పరం వాహనంపై దివ్యదర్శనం ఇచ్చారు. వేసవి కాలంలో నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఇక్కడి ఆలయంలో నెల నెలా ఒక ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. మంగళవారం అర్జున సమేత ద్రౌపదీదేవి, కృష్ణుడు ఉత్సవర్లను కన్నుల పండువగా ముస్తాబు చేశారు. ఆలయం వద్ద గల అలంకార మండపంలో అలంకార గురుకుల్ చక్కగా ముస్తాబు చేశారు. ఆలయ తరపున నియమించిన ఉద్యోగి దుర్గా ప్రసాద్ ఉత్సవాన్ని పర్యవేక్షించారు. పూజారి దయానందం చేపడుతున్న అలంకారాలు భక్తుల్ని ఆకట్టుకుంటున్నాయి.

గణనాధుని సన్నిధిలో టీటీడీ జెఈఓ వెంకయ్యచౌదరి

కాణిపాకం, జూలై 1 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్యచౌదరి కుటుంబసమేతంగా మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి ప్రత్యేక అభిషేకం సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక గోడపత్రిక ఆవిష్కరణ

వెంకటగిరి, జూన్ 1 ప్రభాతవార్త : వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్య స్వామి ఆడికృతిక మహోత్సవాలను ఆలయం కమిటీ వారు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి టౌన్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది లక్కమనేని కోటేశ్వరరావు తెలిపారు. వల్లిదేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆడి కృత్తిక మహోత్సవ సందర్భంగా ఈనెల 17 నుండి 21 వరకు జరిగే కార్యక్రమాల గోడపత్రికను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఆలయ కమిటీ వారు షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారు ఆలయాన్ని నిర్మించి ప్రత్యేకంగా పూజలను కూడా ఇక్కడ నిర్వహించే విధంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్పర్సన్ దొంతు శారద, గౌరవ అధ్యక్షులు దోర్నాధుల బాలయ్య, ఆర్గనైజర్ కుసుమ రమేష్, గొల్లగుంట రాము, డాక్టర్ చల్ల సుమన్, ముఖ్య అతిథులుగా దొంతు శారద, దొంతు బాలకృష్ణ లక్కమనేని కోటేశ్వరరావు, తోట కృష్ణయ్య, కౌన్సిలర్ నారి శేఖర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, డాక్టర్ ఆవుల రామాంజ నేయులు, దొంతు ముని వెంకటరత్నం, రామారావు బాల, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ఎత్తి వేసిన కూటమి ప్రభుత్వం

వెంకటగిరి, జూన్ 1 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉండగా అమలు చేసిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం ఎత్తివేసినట్లు 14వ వార్డు కౌన్సిలర్ మరియు నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతు సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. వైఎస్సార్ కుటుంబం మాత్రమే, రాబోవు ఎన్నికలలో ప్రజల చేతిలో వోటు అనే ఆయుధంతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసేవారినే ఎన్నుకుంటారు.

జగన్‌ను అడ్డుకోవడం ఎవరి తరం కాదు : నేదురుమల్లి

వాకాడు, జూలై 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజలు మెచ్చినా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటనకు రానున్న సందర్భంగా అడ్డుకోవడం ఎవరు తరం కాదని, ప్రజలు ఊరుకోరని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఆఫ్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతుంది అంబేద్కర్ రాజ్యాంగం కాదని, రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు. అధికారులు ఆలోచించి అడుగులు వేయకపోతే రానున్న వైసీపీ అధికార ప్రభుత్వంలో తప్పించుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు దామోదర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు సుధాకర్ నాయుడు, చిట్టమూరు మండల కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి, నాగూర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వాకాటి. జనార్ధన్ రెడ్డి, నేదురుమల్లి బాబురెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, నెల్లూరు. పెంచల్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో 97శాతం పింఛన్లు పంపిణీ

వాకాడు, జూలై 1 ప్రభాతవార్త: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 97 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటవ తేదీ ఏడు గంటల నుండి మండలంలోని 19 పంచాయతీలలో వృద్ధులు, దివ్యాంగులు, వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు కలిపి ఇప్పుడు వరకు 97 పింఛన్లు అందించడం జరిగిందని, మిగిలినది రెండవ తేదీ పూర్తి చేస్తామన్నారు.

ఘనంగా జిల్లా అధ్యక్షుడి జన్మదినం

నాయుడుపేట, జూలై 1 ప్రభాతవార్త: తిరుపతిజిల్లా తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు నరసింహా యాదవ్‌కు నాయుడుపేటకు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం తిరుపతి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నరసింహ యాదవ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయుడుపేట తెలుగుదేశంపార్టీ నాయకులు పోలయ్యయాదవ్, ఇనుగుంట సుదీర్ తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

శేషారెడ్డికి నివాళర్పించిన మాజీ ఎమ్మెల్యే

నాయుడుపేట, జూలై 1 ప్రభాతవార్త : వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు శేషారెడ్డి గతకొంత కాలంనుండి అనారోగ్యంతో భాదపడుతూ నెల్లూరులో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సూళ్ళూరుపేట మాజీఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి చేరుకొని శేషారెడ్డి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. ఆయన వెంట వైసిపి పట్టణ అధ్యక్షుడు కలికి మాదవరెడ్డి, తంబిరెడ్డి సుబ్రమణ్యరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

6న జరిగే బీసీ ఆత్మగౌరవ భరోసా సభ

గూడూరు, జూలై 1 ప్రభాతవార్త: ఈ నెల 6వ తేదీన తిరుపతిలోని ఇందిరా మైదానంలో జరిగే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, అంబేద్కర్ పూలేఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ ఆత్మగౌరవ భరోసా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ మంత్రి, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పరసారత్నం కోరారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు తళ్ళం ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ అల్మెన్ రాజు, జానపద కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి, తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పాలూరు నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపుల్లో అగ్రశ్రేణి సంస్థలుగా ఇసుజు మోటార్స్

సత్యవేడు, జూలై 1 ప్రభాతవార్త: తిరుపతిలోని సెంట్రల్‌గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(సీజీఎస్‌టీ) కమిషరేట్ పరిధిలోవస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుపతి కార్యాలయ ఆవరణలో సరళీకృత పన్నులు, పౌరుల సాధికారత అనే థీమ్‌పై ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన అవార్డుల కార్యక్రమంలో పన్నుల చెల్లింపులో అగ్రశ్రేణి సంస్థలుగా గుర్తించిన ఏడుగురిలో శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌పరిశ్రమకు అవార్డు దక్కింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తిరుపతి సీజీఎస్‌టీ కమిషనరేట్ అదనపు కమిషనర్ ఆర్.దినకరన్ సమక్షంలో గుంటూరు సీజీఎస్‌టీ ఆడిట్ కమిషనర్ పి.ఆనంద్‌కుమార్ ఎంపిక చేసిన సంస్థలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పన్ను విధానాల ద్వారా ఆర్థిక వృద్ధిని నడిపించడంలో పరిశ్రమల చురుకైన సహకారాన్నిప్రశంసించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అత్యంత ముఖ్యమైన ఆర్థిక సంస్కరణల్లో జీఎస్‌టీ ఒకటిగాపేర్కొన్నారు. సంస్థలు దీనిని మరింత ప్రోత్సహిస్తూ స్వాలంభన, ఆత్మనిర్భర భారత్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించి నందుకు అధికారులకు దన్యవాదాలు తెలుపుతూ శ్రీసిటీ తరహా పారిశ్రామిక కేంద్రాల్లో జీఎస్‌టీ కీలక పాత్రను డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. బాధ్యతాయుతమైన వ్యాపార వృద్ధికి వీలు కల్పించడంతో పాటు పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించడంలో జీఎస్‌టీ దోహద పడుతుందన్నారు. తిరుపతి కమిషనరేట్ పనితీరును ప్రశంసించారు. శ్రీసిటీ సంస్థకు అవార్డు రావడం ఇక్కడ స్థిరమైన అభివృద్ధి కేంద్రీకృత పర్యావరణ వ్యవస్థకు అద్దం పడుతుందని ఆయన వ్యాఖ్యనించారు. జీఎస్టీ అధికారులు, పరిశ్రమ వర్గాల మధ్య మరింత బలమైన సహకారాన్ని ఆకాంక్షిస్తూ భవిష్యత్‌లో శ్రీసిటీలో జీఎస్టీ దినోత్సవ వేడుకను నిర్వహించాలని ప్రతిపాదించారు. ఇసుజు మోటార్స్‌తో పాటు అమర రాజా, మొబిలిటీ, రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్, టీటీఈ ఎలక్ట్రానిక్స్, ఎంఎస్ఆర్ ప్రాజెక్ట్స్, పీవీఎస్‌కెమికల్స్,లక్కీ ఫోర్‌యూ ఎగ్జామ్స్, మినరల్స్ తదితర సంస్థలు అవార్డులు అందుకున్నాయి. వివిధ వ్యాపార సంస్థల, పరిశ్రమల ప్రతినిధులు, టాక్స్ నిపుణులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ కేసులు ముగ్గురు అరెస్టు

శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణం లోనూ చుట్టూపక్కల పరిసరాల్లో కొంత కాలంగా జరుగుతున్న చైన్‌స్నాచింగ్ కేసులను శ్రీకాళహస్తి టౌన్ పోలీసులు సమర్థవంతంగా పని చేసారు. ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.13లక్షల విలువ గల్గిన బంగారు ఆభరణాలు,ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు సమక్షంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ అంశాన్ని వివరించారు. నిందితులను శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరల్లోని మిట్టకండ్రిగ వద్ద ఉన్న నందీరెస్టారెంట్ వద్ద ముత్తం మణి మారన్ అనే మణి (29) వండలూరు కండ్రిగ,వెంకటగిరికి చెందిన మారిమాణిక్యం (25),శ్రీకాళహస్తికి చెందిన ఏనుగుల గుంట భాస్కరపేట కొట్టంబేటి రాజ, (20)లను అరెస్టు చేసినట్లు తెలిపారు.జిల్లా ఎస్పి ఆదేశాలతో నేర విభాగం ఎస్పి ఆదనపు ఎస్పి నాగభూషణం సారధ్యంలో డియస్పి కె.నరసింహామూర్తి,క్రైమ్ డియస్పి శ్యాం సుందరం పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారు. అందులో భాగంగానే సమాచారం మేరకు శ్రీకాళహస్తి నుంచి తిరుపతి వైపు వెళుతున్న అనుమానితులు ముగ్గురిని అదుపులో తీసుకున్నారు. మిట్టకండ్రిగ అరెస్టు చేసిన వారి నుంచి బంగారు 139.170 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాళహస్తి టౌన్,శ్రీకాళహస్తి టూ టౌన్,తొట్టంబేడు,రేణిగుంట పరిధిలో జరిగిన దొంగతనాలకు సంబంధించి కేసులు నమోదై ఉన్నాయని వివరించారు. ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలు చేసి జైలుకు కూడా వెళ్ళినట్లు వీరు వీధుల్లో వెళుతున్న మహిళల మెడల్లోంచి మగళసూత్రాలను తెంచుకొని మోటార్‌సైకిల్ ద్వారా పారిపోయి వాటి ద్వారా వచ్చే డబ్బులను వారి జల్సాలకు ఖర్చు చేసినారని తెలిపారు. ముద్దాయిలను పట్టుకోవటంలో ప్రతిభ కనపరచిన అధికారులు, సిబ్బంది నాగభూషణం,శ్యాం సుందర్, శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ డి.గోపి,సిబ్బంది హేమాద్రి, శంకరయ్య, అరుణ్‌కుమార్, బాలగంగాధర్‌రెడ్డిలను అభినందించి రివార్డులను అందించారు.

అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోండి : కమిషనర్

నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో నిర్మిస్తున్న భవనాలు, నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని 45వ వార్డులోని